


# నవభూమి

జిల్లా అనుబంధం

10 జూన్ ,2025 మంగళవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in




## సీతారామ జలాలను

# భద్రాద్రి జిల్లాకే ముందివ్వాలి

**భద్రాచలం-నవభూమిప్రతినిధి:** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను భద్రాద్రి జిల్లా రైతులకే ముందుగా అందించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్థానిక ఏజెన్సీ రైతులకు నీళ్లివ్వకుండా పొరుగు జిల్లాలకు తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని, మరో ఉద్యమానికి సిద్ధమవుతాయని స్పష్టం చేశారు. సీతారామ జలాలను మొదటగా భద్రాద్రి జిల్లాకు ఇవ్వకుండా ఇతర జిల్లాలకు తరలించడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని పార్టీ శ్రేణులు సోమవారం కదం తొక్కాయి.

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహసీల్ కార్యాలయాల ఎదుట పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు కలిసి ధర్నాలు, ఆందోళనలు నిర్వహించారు. కొన్ని మండలాల్లో నిరసన ర్యాలీలు, బైక్ ర్యాలీలు చేపట్టారు. అనంతరం ఆయా మండలాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తలాపునే ఉన్న గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారని అన్నారు. భద్రాద్రి జిల్లాలోని అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద దుమ్ముగూడెం ఆనకట్టపై సీతారామ ప్రాజెక్టును, సీతమ్మ బరాజ్‌ను ప్రారంభించారని అన్నారు. సుమారు రూ.18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టును 90 శాతం నిర్మించారని గుర్తుచేశారు. ఇంతలో వచ్చిన కాంగ్రెస్ పాలకులు.. సీతారామ ప్రాజెక్టు ఫలాలు భద్రాద్రి జిల్లాకు అందకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పొరుగునే ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు సీతారామ జలాలను మొదటగా భద్రాద్రి జిల్లాకు అందించకుండా తమ జిల్లాలకు తీసుకెళ్లాలని చూస్తున్నారని విమర్శించారు.

అలాగే, ఆరు గ్యారెంటీల పేరుతో భద్రాద్రి జిల్లా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి.. 18 నెలలు దాటినా వాటి ఊసు ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. సీతారామ జలాలను మొదటగా భద్రాద్రి జిల్లాకు ఇవ్వకున్నా, ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయకున్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు.

## కొత్తగూడెం త్రీటౌన్

# సిఐ శివప్రసాద్ అవార్డు



◆ అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకున్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనిపై అనర్హత పిటిషన్

# హైకోర్టు డిస్మిస్

◆ డిస్మిస్ చేసిన హైకోర్టు ◆ కొత్తగూడెంలో సిపిఐ శ్రేణుల సంబురాలు

◆ మోటార్ సైకిళ్ల ర్యాలీ - బాణాసంచా పేల్చి సంబురాలు



**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం హైకోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మోటార్ సైకిళ్లతో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తున్న క్రమంలో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతూ సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాణయ చారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరిత రాజకీయాలకు

# చెంపపెట్టు


### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ హైకోర్ట్ డిస్మిస్ చేయడం హర్షణీయమని, ఇది కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్పై సోమవారం అయన స్పందిస్తూ నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎమ్మెల్యేగా గెలిచినా కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ప్రజల అభిష్టానికి బిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సహంతో కూనంనేని ప్రజలకు సేవలందిస్తారని, నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు.

## షిరిడి సాయి సేవా మందిర్ 15వ వార్షికోత్సవ వేడుకలు





**సత్తుపల్లి, నవభూమి, జూన్ 9 :** పట్టణంలోని జలగం వెంగళరావు పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా సేవ మందిర్ 15వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఉదయం ఐదు గంటల నుండి విశేష పూజలు భక్తులు జరుపుకునే విధంగా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రాత్రి వరకు పూజా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. పిల్లలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఉదయం నుండి సాయిబాబాను దర్శించుకున్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ఉదయం11 గంటలకే అన్న సమారాధన ప్రారంభించబడింది. సుమారు 2500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. చక్కటి అలంకరణలతో పచ్చని తోరణాలతో విద్యుత్ దీపకాంతులతో ఆలయాన్ని అలంకరించారు.రాత్రి 7 గంటలకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ప్రధాన కార్యదర్శి మోరిశెట్టి సాంబశివరావు అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కొనిజర్ల శ్రీనివాసరావు కార్యదర్శి దోసపాటి రాజా కోశాధికారి కిలారి వెంకటేశ్వరరావు దొడ్డ శంకర్రావు మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి కిలారి లక్ష్మి కొత్తూరు ఉమామహేశ్వరరావు గుడిమెట్ల కిషోర్ పురాలా శెట్టి ప్రసాద్,పురుషోత్తం, కోటేశ్వరరావు వేపూరి సాంబ, నడిపెల్లి రామారావు ఎర్ర శంకరరావు గన్నెని రాజ్యలక్ష్మి గారు అడపా సత్యసాయి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

**ఖమ్మం క్రైం, నవభూమి, జూన్ 9:** కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంతో చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకిష్టపూరం గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, చింతకాని పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి ఉయాలా శ్రీను,ఎస్ కె. రహీమ్, పగిల్లా శివరామ కృష్ణ, గంటాలా రవీంద్ర, నకులురి రామారావు, మాండా సాయి కిరణ్, ఎస్ కె.మస్తాన్ అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.19 వేల నగదు, 7 బైకులు , 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందుతులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు చింతకాని ఎస్సై తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే ఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## న్యాయవాదులను కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై వేసిన ఎన్నికల ఫిటిషన్ ను రాష్ట్ర హైకోర్టు డిస్మిస్ అయింది. ఈ సందర్భంగా తన తరపున కేసును వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్, బొమ్మగాని ప్రభాకర్‌లకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు.





### ప్రభుత్వమే రైతులకు నాణ్యమైన

# ఎరువులు విత్తనాలు అందించాలి

◆ రైతు కూలిసంఘం డిమాండ్

**సత్తుపల్లి, నవభూమి, జూన్ 9 :** వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ప్రభుత్వమే రైతులకు అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ కే ఉమర్ కోరారు. సోమవారం ఆయన మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వలన రైతాంగం ఘోరంగా నష్టపోతుందన్నారు. వీటిని ప్రభుత్వ యంత్రాంగం అరికట్టాలన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు గ్రామ గ్రామాన రైతులకు అమ్ముతున్నారన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కల్తీ వ్యాపారులపై దృష్టి సారించాలన్నారు. రాజకీయ ఒత్తిడికి తలవకుండా నకిలీ వ్యాపారం చేసే మకిలి వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు వీరి పట్ల అప్రమత్తత అవసరం అన్నారు. చాలా ప్రాంతాల్లో పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అప్పుల పాలై ఇబ్బందుల్లో ఉన్న రైతులకు కల్తీ కంపెనీలు కల్తీ విత్తనాలను, ఎరువులను, తక్కువ ధరకు విక్రయిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందుల




కారణంగా వారు ఈ మాయలో పడుతున్నారన్నారు. ఇటువంటి వ్యాపారులను ఉపేక్షించరాదన్నార. ప్రభుత్వం కల్తీ వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కె సత్యనారాయణ మారుతి రాఘవులు పామర్తి లక్ష్మయ్య సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

◆ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ◆ ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 09:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కోణిజెర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏం గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్భాంధు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం





పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన జీవనాన్ని గడపండి

**కామేపల్లి,నవభూమి, జూన్ 8** : క్రైస్తవ సోదరులు జీసస్ సందేశానికి అనుగు ణంగా నడుచుకోవాలని కారేపల్లి విచార ణ గురువులు రెవ.రెండ్ జి.ప్రవీణ్ కుమా ర్ కోరారు.కామేపల్లి ఆర్సీఎం చర్చిలో పెం తుకోస్తు మహోత్సవాన్ని ఆదివారం ఘనం గా జరుపుకున్నారు.మహోత్సవాన్ని పుర స్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.మహోత్సవ విశిష్టతను ఫాదర్ ప్రవీ ణ్ కుమార్ వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు.అనంతరం మాట్లాడుతూ సత్ప్ర వర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనా న్ని గడపాలని కోరారు.ఆధ్యాత్మికత జీవ నం అభివృద్ధికి తొలిమెట్టు అని అన్నారు.మహోత్సవం సందర్భంగా క్రైస్తవ సోదరు లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభ ద్రం, సింగరేణి పంతులు బాలు,సంఘ స్తులు చిప్పలపల్లి పుల్లయ్య, బుట్టి ప్రభా కర్,చిలుముల రమేష్, ఉపేంద్రమ్మ, రీనా, శీలపాక మాధవి, మాగంటి నాగమణి,శీ లపాక సత్యవతి, చిప్పలపల్లి నాగలక్ష్మి, బుట్టి ప్రమీల, కురం రాంబాయమ్మ, దొడ్డి గర్ల ఆరోగ్యం, శీలపాక బుచ్చమ్మ తదితరు లు పాల్గొన్నారు.

విచారణ గురువులు జి.ప్రవీణ్ కుమార్



## మొగరాలగుప్ప పాఠశాలలో బడిబాట



**ములకలపల్లి జూన్ 9 నవభూమి:** ములకలపల్లి మండలం మొగరాలగుప్ప గ్రామంలో బడిబాట కార్యక్రమం సోమవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె స్వరూప భవాని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివితే వచ్చే లాభాల గురించి ప్రధానోపాధ్యాయురాలు కే స్వరూప భవాని గ్రామస్తులకు వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు సంవత్సరానికి ఏకరూప రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం పౌష్టికాహారం, వారానికి మూడు రోజులు కోడిగుడ్లు రాగి జావ, ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్సులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి కుంజ ఆదిలక్ష్మి, గ్రామస్తులు కీసరి రామరాజు, రాంబాబు, దేవి, జయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోండి: ఎస్సై



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 8:**ఎర్రు పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులపై జూన్ 14 జరగనున్న నేషనల్ లోక్ అదా లత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని తమ కేసులను పరిష్కరించు కోవాలని ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.ఈనెల 14వ తేదీన మధిర కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నది కాబట్టి మీ మీద కానీ,మీకు తెలిసిన వారిపై కానీ,మీ బంధువులపైకానిఏమైనాకేసులు ఉన్న ట్లైతే వాటిని(కాంప్రమైజ్ )రాజీ చేసుకు నేందుకు జూన్ 9 నుండి జూన్ 14వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేసుకోవడానికి అవకాశంఉంటుందన్నారు.యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్నకేసులు, చీటింగ్కేసులు,చిట్ఫండ్ కేసులు,భూతగాదాలకు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించినకేసులు,చిన్న చిన్న దొంగ తనంమొదలైన కేసులనుఈ లోకదాలత్ లో రాజీచేసుకునికేసులను క్లోజ్ చేసుకునే అవకాశంఉందని ఈఅవకాశాన్ని మండల ప్రజలుసద్వినియోగంచేసు కోవాలన్నారు. దీనికోసం ఫిర్యాదుదారుడు,నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులను తీసుకుని మధిర కోర్టుకు రావాలన్నారు. ఇతర వివరములకు ఎస్సై రమేష్ కుమార్,8712659164.మధిరకోర్టు పిసి ప్రభాకర్ 9441877650 లను సంప్రదించాలన్నారు.

## ఇంకుడు గుంతలను పరిశీలించిన సిడబ్ల్యుసి బృందం

**జూలూరుపాడు, జూన్ 08 (నవభూమి ప్రతినిధి)** భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక కృషి జిల్లా వ్యాప్తంగా నీటి సంరక్షణ కోసం భూగర్భ జలాల పెరుగుదల కోసం ప్రతి చోట ఇంకుడు గుంతల ఏర్పాటుకు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే రీతిలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఉద్యమ రూపంలో ప్రోత్సహించారు.ఆ స్ఫూర్తిని అందుకున్న మండల అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా అనేక చోట్ల ఇంకుడు గుంతలు నిర్మించారు.పంచాయతి స్థాయిలో సోప్ పిట్ నిర్మించారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఇంకుడు గుంటల నిర్మాణ పనులను సెంట్రల్ వాటర్ వర్క్స్ కమిటీ బృందం పరిశీలించి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఏ పి ఓ రవి కుమార్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.




# ధరణి పోర్టల్ నుండి రైతులను ఆదుకునేందుకే భూభారతి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల







**పాల్వంచ టౌన్ జూన్ 9 నవభూమి ప్రతినిధి:** గత ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసిందని అప్పుడు రూపొందించిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎంతో విలపించారని, రైతులను ఆదుకునేందుకే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ను రూపొందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహణలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు సదస్సు నిర్వహించారు. గ్రామ రైతులు తమ భూ సమస్యలను రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిరక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కలగట్ల నాగిరెడ్డి, అడ్వకేట్ పిట్టల రాము, లింగం శ్రీను, మార్గం అంకయ్య, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్8:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోని తమభూసమస్యలను పరిష్కా రం చేసుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.సోమవారం మండల పరిధిలోని మీనవోలు రైతు వేదికలో రైతు సదస్సు ఆర్ఐ రాజశేఖర్,యుడిసి శిరీష ఆధ్వర్యంలోనిర్వహించారు.తక్కెళ్ళపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును ఆర్ఐ రవికుమార్, ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ రెవెన్యూ సదస్సులో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొనిరైతులసమస్యలనుఅధికారులకు వివరించారు.రైతులు తమ భూములకు సంబంధించిన ఫిర్యాదులను అధికారు లకు అందజేశారు.తాసిల్దార్ ఉషా శారద మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందని తెలిపారు.గతంలోధరణి చట్టం లో పరిష్కారం కానీ భూ సమస్యలకు భూభారతి చట్టంలో పరిష్కరించేందుకు ప్రభుత్వంఅవకాశం కల్పించింది అన్నారు. సర్వే నెంబర్ తప్పులు,భూమి హెచ్చు తగ్గులు,రికార్డులలో తప్పుల నమోదు వంటి పలుసమస్యలను రైతులు భూ భారతిచట్టంలో పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు.రైతుల దగ్గర దరఖాస్తులు స్వీకరించి వారికి రసీదు అందిస్తున్నట్లు తెలిపారు.మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులందరికీ సమస్యలుపరిష్కారం కాలే దని అన్నారు.భూభారతి చట్టంలో రైతుల అన్ని సమస్యలు పరిష్కరించేందుకు అవ కాశంకలుగుతుందనితెలిపారు.మీనవోలు రైతుసదస్సులో147 దరఖాస్తులు,తక్కెళ్ళ పాడు రైతు సదస్సులో 28 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది చందు,బాబా,వరలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐకేపీ రుణాలు

- కొలతలకు ప్రకారం ఇల్లు నిర్మిస్తేనే బిల్లులు - లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**కారేపల్లి, నవభూమి,జూన్9:** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన న లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి డబ్బు లేకుంటే వారికి మహిళా సమాఖ్య ద్వారా రుణ సౌకర్యం కల్పించటం జరుగుతుందని ఎంపీడీవో జీ.సురేందర్, హౌసింగ్ ఏఈ నాగేందర్ లు అన్నారు. సోమవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సులో వారు మాట్లాడుతూ ఇంటిని 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. సిమెంట్, ఇటుక, ఐరన్ రాడ్ వంటి ఎంత పరిణామం అవసరమో తెలియజేశారు. ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శికి తెల్పి దాని ఫోటోలు యాఫ్ లో అప్లోడ్ చేయించుకోవాలన్నారు. దశల వారిగా ఫోటోల్ అఫ్‌లోడ్ చేస్తేనే బిల్లుల పైకం వస్తాయన్నారు.ఈసందర్భంగా లబ్ధిదారుల సందేహాలకు అధికారులు సమాధానాలిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను డిస్మిస్

### హర్షం వ్యక్తం చేసిన గూడెం న్యాయవాదులు

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై హైకోర్టు సోమవారం పిటిషన్ డిస్మిస్ చేసిన వార్త





తెలియగానే కొత్తగూడెం కోర్టులోని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ న్యాయవాదులు వర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఐఏఎల్ నాయకులు బార్ అసోసియేషన్ కార్యదర్శి భాగం మాధవరావు, కోటంరాజు, మునిగడప వెంకటేశ్వర్లు, ఉప్పుశెట్టి సునీల్ లు మాట్లాడుతూ నిజం నిప్పులాంటిదని, నిజం ఎప్పటికీ విజయం సాధిస్తుందన్నారు. హైకోర్టులో ఈ కేసును వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్, ఐ ఏ ఎల్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బొమ్మగాని ప్రభాకర్, ఈ కేసులో సహాయ సహకారాలు అందించిన ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కర్ రావు, రమేష్ కుమార్ మక్కాడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలోనైనా, న్యాయస్థానంలోనైనా కూనంనేనిదే గెలుపు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పాతడిపో సెంటర్ వద్ద సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, సిపిఐ మైనారిటీ నాయకులు అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ అమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం పాత డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై నందూలాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల పిటీషన్ ను డిస్మిస్ చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజా నాయకులు కూనంనేని సాంబశివరావు పై ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం సాంబశివరావు దే హైకోర్టులో తీర్పే నిదర్శనం అని నయీమ్ ఖురేషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి కరీం పాషా, ఖమర్, ఆబిద్ హుస్సేన్, బాబు జాని ఖాన్, సిరాజ్, తాజ్, అఫ్జల్, ఫైజుద్దీన్, షరీఫ్, జమాల్, మహిళా కార్యకర్తలు, షమీమ్, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



### పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ

# నూతన మహిళా సంఘాల ఏర్పాటు

- నవంబర్ నాటికి మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పున ప్రారంభం చేయాలి



**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 09:** పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సిఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సమీక్షలో సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్






సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్లు స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 కేజీల బెల్లం, 2 కేజీల పటిక, 5 లీటర్ల సారా పట్టివేత

## బైక్ స్వాధీనం - ఇద్దరి అరెస్ట్



**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** నాటుసారా రవాణా సమాచారం మేరకు హేమచంద్రాపురం వద్ద సోమవారం వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 10 కేజీల బెల్లం, రెండు కేజీల పటిక, 5 లీటర్ల నాటుసారాను పట్టుకుని ఇద్దరి మీద కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, వాహనం స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, గురవయ్య, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి పాల్గొన్నారు.

# పాల్వంచలో మిన్నంటిన సంబురాలు



**పాల్వంచ టౌన్ జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ ను తెలంగాణ హై కోర్ట్ డిస్మిస్ చేయడంతో సోమవారం పాల్వంచ పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. సిపిఐ శ్రేణులు పార్టీ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన్ నుంచి ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు.

# కాకర్ల రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

**జూలురుపాడు, జూన్ 09 (నవభూమి ప్రతినిధి)** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం భూ ప్రక్షాళన చేసి ధరణి పోర్టల్ ను ప్రవేశ పెట్టి ఆర్ ఓ ఆర్ 2020 చట్టాన్ని అమల్లోకి తెచ్చింది.కేవలం ఒకే ఒక పట్టాదారు కాలం ప్రవేశ పెట్టడంతో గతంలో భూమి కొనుగోలు చేసి రికార్డులలో నమోదు కాని వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది.అలాగే భూ విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, రికార్డులలో భూమి ఒకరి పేరు పై అనుభవంలో వేరొకరి పేరు తది తర సమస్యలతో తప్పుల తడకగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని చెప్పి రద్దు చేసి దాని స్థానంలో కొత్తగా భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చింది.దానిపై అవగాహన,సమస్యల పై దరఖాస్తుల స్వీకరణకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది.సోమవారం కాకర్ల గ్రామంలో జరిగిన సదస్సుకు భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వేణు గోపాల్ హాజరై సదస్సు తీరుతెన్నులు పరిశీలించారు.అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్య క్రమంలో మండల గిర్దావర్ చీమల ఆదినారాయణ,గ్రామ కార్యదర్శి నానిబాబు, సుజాతనగర్ మండల డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు. బేతాళపాడు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మండల తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కాకర్లలో 348, బేతాళపాడు 458 దరఖాస్తులు వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.




# భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట జూన్ 9 నవభూమి:** సోమవారం దమ్మపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి. గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిబండ జిల్లా పరిషత్ స్కూల్ లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అవగాహన సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భూభారతి రెవెన్యూ చట్టం యొక్క విధివిధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ఐ భిక్షమయ్య, సీనియర్ అసిసెంట్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరావు తదితరులు పాల్గొన్నారు.





# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

- ◆ ఉపకరణాలు ఎంతో ఉపయోగకరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్




**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అలీంకో వారి సౌజన్యంతో సామాజిక అధికారిత శివిర్ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని



ప్రారంభించి మాట్లాడుతూ దివ్యాంగులు వారి తెలివితేటలతో, సామర్థ్యాన్ని బట్టి పనులు చేసుకోని అన్ని రంగాలలో రాణించాలని, దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని అన్నారు. గత అక్టోబర్ నెలలో జిల్లాలోని గుండాల, భద్రాచలం, అశ్వరావుపేట, ఐ.డి.ఓ.సి. పాల్వంచ ప్రదేశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఎంపికైన 440 మంది దివ్యాంగులకు 1057 సహాయ ఉపకరణాలు (విలువ 1.11 కోట్లు) పంపిణీ చేశారు. లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో బి.నాగ లక్ష్మి, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐ.ఈ.డి శ్రీరామ్, టి.వి.పి.ఎస్. అధ్యక్షుడు సతీష్, డి.సి.పి.ఓ.హరి కుమారి, సఖి అడ్మిన్ శుభ శ్రీ, హబ్ కోఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు గుర్తింపు కార్డుల పంపిణీ చేయాలి

- ◆ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ,1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# 30 వరకు 3 నెలల రేషన్ పంపిణీ

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30 వ తేదీ వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని చౌక దుకాణాల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులు ఒకేసారి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అన్నపురెడ్డుపల్లి - బుగ్గపాడు మార్గంలో బ్లాక్ స్పాట్‌లు

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు









**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** రోడ్లు, భవనాల శాఖ అధికారులు బ్లాక్ స్పాట్ లపై దృష్టి సారించకపోవడంతో అన్నపురెడ్డుపల్లి – బుగ్గపాడు మార్గంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప – అన్నపురెడ్డిపల్లి క్రాస్ రోడ్డు నుండి ఖమ్మం జిల్లా బుగ్గపాడు వరకు ఆర్ అండ్ బి రోడ్డులో బ్లాక్ స్పాట్ ల వల్ల రోడ్డు ప్రమాదాలు, క్షతగాత్రుల సంఖ్య పెరుగుతోంది. ఈ మార్గంలో అంత్యంత క్లిష్టమైన ప్రమాదకర మూల మలుపులు ఉండటంతో వాహనాలు వేగంగా నడిపే క్రమంలో రోడ్డు కిందకు దిగిపోతున్నాయి. తరచూ ఈ మార్గంలో ప్రమాదాలు మామూలుగా మారాయి. మూల మలుపుల వద్ద సూచికలు కానీ, స్పీడ్ బ్రేకర్లు కానీ లేవు. దీనితో పెద్ద ఎత్తున వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.అన్నపురెడ్డిపల్లి దగ్గరలో చెరువు అలుగు కోసం నిర్మించిన చప్టా ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డుపై ఉమ్మడి జిల్లా ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి బ్లాక్ స్పాట్ లు సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బడిబాట కార్యక్రమంతో పెరుగుతున్న విద్యార్థుల నమోదు



**జూలూరుపాడు, జూన్ 09 (నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.దానిలో బాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం నాలుగవ రోజు దండుమిట్టతండా,సాయిరాం తండా,కీమాతండా,వెంగన్నపాలెం గ్రామాలలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 15 మంది విద్యార్థుల ప్రవేశ నమోదు స్వీకరించారు.వారిని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య అభినందించారు.ఉపాధ్యాయ బృందంలో శాంత కుమారి,ఉమా,లలిత,ఉమా మహేశ్వరీ,అరుణ కుమారి,రమేష్ తది తరులు పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా ఐదు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం విస్తృతంగా ప్రచారం చేసి నమోదు పెంచటానికి విశేష కృషి చేస్తున్నారు.


### కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ

# కార్యాలయాన్ని తెలంగాణలో నెలకొల్పాలి

- ఆయిల్ పామ్ విత్తనాల సరఫరాదారుల ఎంప్యానెల్మెంట్‌ని ఏర్పాటు చేయాలి
- ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ పామ్ గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25 వేలు నిర్ణయించాలి
- ఆయిల్ పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి
- హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధుల మంజూరు చేయాలి
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కోరిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**కొత్తగూడెం జూన్ 9 నవభూమి ప్రతినిధి:** కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయమంత్రి భగీరథ్ చౌదరి తెలంగాణ పర్యటనలో భాగంగా సోమవారం రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రిని సాదరంగా కలిసి,రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి లేఖ ద్వారా కొన్ని అభ్యర్థనలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో లో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణలో ప్రస్తుతం 3,300 ఎకరాల కొబ్బరి సాగు జరుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు.గతంలో హైదరాబాద్ కార్యాలయంగా కొబ్బరిబోర్డు కార్యాలయం ఉండేదని, కాని విభజన అనంతరం అది విజయవాడకు తరలించినట్లు తెలిపారు. రాష్ట్రం లో కొబ్బరి రైతులు సకాలంలో సేవలు అందుకోలేకపోతున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా ఆశ్వారావుపేట లేదా దమ్మపేటలో పూర్తిస్థాయిలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తుమ్మల కేంద్ర మంత్రికి లేఖ ద్వారా విన్నవించారు.ఆయిల్ పామ్ సాగుకు నాణ్యమైన విత్తనాల ఎంపెనెల్‌మెంట్ కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి ఆయిల్ పామ్ సాగు కోసం కేంద్రం చేపట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ ఎన్ ఎం ఈ ఓ ఓ పి- కింద తెలంగాణ రాష్ట్రం 1.25 లక్షల హెక్టార్లకు లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 75,000 హెక్టార్లలో సాగు చేపట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు.ఈ లక్ష్యాన్ని సాధించడానికి నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు కీలకమని,దేశీయంగా సరిపడా విత్తనాలు అందుబాటులో లేనందున, ఆయిల్ పామ్ కంపెనీలు విదేశాలనుండి విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నాయన్నారు. అయితే, నాణ్యమైన విత్తనాలను అందించే సరఫరాదారుల సమాచారం లేనందున, కంపెనీలు కేవలం 5%-%6 సరఫరదారులపైనే ఆధారపడుతున్నారని మంత్రి తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాణ్యమైన విత్తనాల సరఫరాదారులను గుర్తించి ఎంప్యానల్ చేయడం ద్వారా రైతులకు నష్టాలు రాకుండా ఆయిల్ పామ్ అభివృద్ధిని వేగవంతం చేయవచ్చని తుమ్మల కేంద్ర మంత్రికి లేఖ ద్వారా వివరించారు.ఆయిల్ పామ్ రైతులకు టన్ను ఆయిల్ పామ్ గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25,000 లుగా నిర్ణయించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఎం ఈ ఓ ఓ పి కింద మరో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగయ్యేలా చర్యలు తీసుకుంటుందని, కానీ ప్రస్తుతం ఆయిల్ పామ్ రైతులు అందుకునే ధర క్రూడ్ పామ్ ఆయిల్ గ్లోబల్ మార్కెట్ ధరలపై ఆధారపడుతోందని, గత ఐదేళ్ల ధరల గణాంకాలు చూస్తే, ఆయిల్ పాం గెలల ధరలు తీవ్రంగా హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి వెనుకంజ వేస్తుండటంతో, ఎన్ ఎమ్ ఈ ఓ ఓపి లక్ష్యాలు ప్రమాదంలో పడే అవకాశముందని మంత్రి తెలిపారు. మన దేశంలో ఉపయోగించే నూనే ఉత్పత్తులలో కేవలం 40 శాతం మాత్రమే దేశియంగా ఉత్పత్తి చేస్తుండగా, మిగతా 60 శాతం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అందులో 54 శాతం కేవలం ఇండోనేషియా, మలేషియా దేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామన్నారు.విత్తనాలు, ఎరువులు, నీటి మోటార్లు,కార్మికుల వేతనాలు, యంత్రాల వినియోగం, నిర్వహణ వ్యయం, తదితర వ్యయాలు భారీగా పెరిగిన నేపథ్యంలో, రైతులు ఆయిల్ పాం గెలల ధర మెట్రిక్ టన్నుకు కనీసం రూ.25,000 లు పొందగలిగే విధంగా కేంద్రం ధరలను స్థిరీకరించాలని సూచించారు. అలాగే, ఇంపోర్టెడ్ ఆయిల్ ధరలను నియంత్రించేందుకు దిగుమతి సుంకాలను మార్గసూచిగా వినియోగించాలన్న అభిప్రాయపడ్డారు. దీంతో దేశీయ దేశీయ క్రూడ్ అయిల్ ధరను రూ.1.5 లక్షలు – రూ.1.6 లక్షల మధ్యలో నిలుపవచ్చని లేఖ ద్వారా తెలిపారు.ఆయిల్ పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి,క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని మంత్రి తుమ్మల లేఖ ద్వారా కోరారు. ఇప్పటికే దేశీయ ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనార్థం దిగుమతి సుంకాన్ని 27.5% నుంచి 40% కి పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యర్థించినప్పటికి, దీనికి విరుద్ధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని తగ్గించడం బాధాకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వలన ఆయిల్ పామ్ రైతులకు గెలల ధర తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా దేశీయ ఆయిల్ పామ్ సాగును తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. కేంద్ర నిర్ణయం రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఉందని, ఈ దిగుమతి సుంకం తగ్గింపు వలన కొత్తగా ఆయిల్ పామ్ సాగు ప్రారంభించాలనుకునే రైతులు వెనక్కి తగ్గే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాము సాగును ప్రోత్సహించేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెద్ద ఎత్తున రైతుల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిగుమతి సుంకాన్ని తగ్గించాలన్న నిర్ణయం వల్ల చేపడుతున్న కార్యక్రమాలన్నింటికి తగిన ఫలితాలు రాకపోవచ్చన్నారు. ఈ నేపథ్యంలో, క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ని లేఖ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు మంజూరు చేయాలి, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (2014)లోని 13వ షెడ్యూల్ ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. దీనికోసం రూ.1823.20 కోట్ల బడ్జెట్‌తో ప్రాజెక్ట్ రిపోర్టు సమర్పించబడిందని, అయితే ఇప్పటివరకు కేవలం రూ.135 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని మంత్రి తెలిపారు.ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయం కనీస వసతులతో కొనసాగుతోందని, పూర్తిస్థాయిలో విద్యా, పరిశోధన, విస్తరణ సేవలు అందించేందుకు మిగతా నిధుల విడుదల అత్యవసరం అని కేంద్ర మంత్రికి వివరించారు. 2023-24లో ఈ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఒక హార్టికల్చర్ కాలేజ్ మరియు పాలిటెక్నిక్ కాలేజీని మంజూరు చేసిందని, అలాగే 5 కొత్త పరిశోధనా కేంద్రాలు,1 హార్టికల్చర్ ఇంజనీరింగ్ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నదని తెలిపారు. ఇందుకోసం రూ. 100 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరారు. ఈ ఐదు అంశాలను రాష్ట్ర ప్రయోజనార్థం కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగిందని, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఈ ఐదు అంశాలు అత్యంత కీలకమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. రైతు సంక్షేమానికి మద్దతు ఇవ్వడం, వ్యవసాయ రంగం అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి అని ఆయన కేంద్ర మంత్రి ని కోరారు.





# నిజం గెలిచింది కోర్టులో నిరూపణ అయింది

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

## అనర్హత పిటిషన్ కొట్టివేయడంతో పాల్వంచలో సీపీఐ సంబరాలు





**పాల్వంచ టౌన్ జూన్ 9 నవభూమి ప్రతినిధి:** నిజం గెలిచింది, ఆ విషయం కోర్టు తీర్పుతో నిరూపణ అయిందని, ప్రజా తీర్పును అపహాస్యం చేద్దామని కొందరు స్వార్థపరులు ప్రయత్నించి కోర్టు తీర్పుతో భంగపడ్డారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం కి చెందిన మందులాల్ అగర్వాల్ ఎమ్మెల్యే కూనంనేని పై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేయడంతో పాల్వంచలో సిపిఐ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పాల్వంచ పట్టణంలోని ప్రధాన కూడలిలో టపాసులు కాలుస్తూ ప్రదర్శన నిర్వహించారు. పూనంనేనికి అనుకూలంగా తీర్పురావటంతో తమ ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు కూనంనేని జిందాబాద్ సిపిఐ జిందాబాద్ నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ఎన్నికల అనర్హత పిటిషన్ కొట్టివేస్తూ గౌరవ హైకోర్టు ప్రత్యర్థికి మొట్టికాయలు వేసింది అన్నారు. దీనితో ధర్మం ఆలస్యమైన నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్ గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రహమాన్, గౌస్, గిరి, వేములపల్లి రాజశేఖర్, కోరే కృష్ణ, రామారావు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రాంతాన్ని కార్పొరేషన్‌లో కలపాలి

**పాల్వంచ టౌన్ జూన్ 9 నవ భూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం కొమరం భీమ్ కార్యాలయంలోసమావేశంలో ఆదివాసి నాయకులు తురుషం దశరథ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి రాష్ట్ర అధ్యక్షుడు సోయం సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ డివిజన్ ప్రక్రియలో గ్రామం పేరు లేకపోవడం, కుంటినాగులుగూడెం గ్రామం పేరు లేకపోవడం గ్రామ ప్రజలు ఆందోళన స్థానిక కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేమి సాంబశివరావు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పందించి కుంటినాగులగుడెం పేరు చేర్చాలని ఆయన కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కార్పొరేషన్ డివిజన్ ప్రక్రియ విభజనభాగంలో 9 వార్డులులో 1950 నుండి నేటి వరకు గెజిట్ లో ఉన్న గ్రామం కుంటినాగులగూడెం లేకపోవడం వలన గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం ఆయన వ్యక్తం చేశారు. పాల్వంచ మున్సిపాలిటీలో 9 వ వార్డు 23-03-1 నుండి 23-03-60 ఇంటి నెంబర్లు ఉన్న కుంటినాగులగూడెం గ్రామం పేరుని చేర్చవలసిందిగా గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేమి సాంబశివరావుకి జిల్లా కలెక్టర్ కి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ అరేం ప్రశాంత్, తురసం దశరాజు, తాటి శేషు, తురసం గంగరాజు, తురసం రాజారావు పండ రాజు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కూనంనేనికి ఫోన్‌లో అభినందనలు తెలిపిన పసుమర్తి



**ఇల్లెందు టౌన్ జూన్ 9 నవభూమి ప్రతినిధి:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై వేసిన ఎన్నికల ఫిటిషన్ ను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా ఇల్లెందుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే పై వేసిన అనర్హత పిటిషన్ హైకోర్ట్ డిస్మిస్ చేయడం హర్షణీయమని, ఇది కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని లక్ష్మణరావు ఎమ్మెల్యే తో అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్ పై సోమవారం అయన స్పందిస్తూ నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎమ్మెల్యేగా గెలిచినా కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరగడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజల అభీష్టానికి బిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సహంతో మీరు ప్రజలకు సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని లక్ష్మణరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేసును వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్, బొమ్మగాని ప్రభాకర్ లకు కూడా ఆయన ధన్యవాదాలు తెల్పిరు. ఫోన్ లో పరామర్శించిన లక్ష్మణరావు కు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# నిరవదిక నిరాహార దీక్ష చేపట్టిన రామన్నగూడెం ప్రజలు

- సమస్యను పరిష్కరించకుండా కదిలేదే లేదన్న ఆదివాసీలు
- పెండింగ్‌లో ఉన్న సర్వే నెంబర్ భూములు సమగ్ర సర్వే చేయాలంటూ డిమాండ్



**అశ్వరావుపేట జూన్ 9 నవభూమి ప్రతినిధి:** అశ్వరావుపేట మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అశ్వరావుపేట మండలం రామన్నగూడెం పంచాయతీ ప్రజలు రామన్నగూడెం సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబరు 30,36,39 నంబరు గల భూములను అధికారులు సమన్యాయ సర్వే నిర్వహించి స్థానికంగా ఉన్న ఆదివాసీలకు పంచాలంటూ నిరవధిక నిరాహార దీక్ష సోమవారం రోజు నిర్వహించారు,గతంలో ఉన్న భూములు అధికారులు అడ్డుకొని సాగు పరిణామానికి బోడకొండ తీవ్ర అసంఘటిత కార్యకలాపాలు చూపి నిర్వీర్యం చేసి పేదల చేతిలో ఒట్టి మట్టి పెట్టలే పెట్టారంటూ స్థానికంగా ఉన్న ఆదివాసీలు నిరుత్సాహబోతున్నారు,ఏది ఏమైనాప్పటికీ ఇటు అటవీశాఖ అధికారులు మరియు రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే తమకు న్యాయం చేయాలని,మా ఆదివాసీలపై సమన్వయం చూపించకుంటే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు,నిరావధిక నిరాహార దీక్షలో చిన్నపిల్లలు సైతం పాల్గొనడం జరిగింది. రామన్నగూడెం పంచాయతీ ప్రజలకు ఏ మాత్రాన కడుపు రగిలి పోతుందో స్పష్టంగానే అర్థమవుతుంది,భూములు అడ్డుకున్నది ఎవరు...గతంలో సాగు చేస్తున్న సర్వే నెంబరు 30,36,39 భూముల్లో కొందరు ఆదివాసి లు సాగులో ఉన్న నేపథ్యంలో పంటను సైతం చేతికి దక్కించకుండా అడ్డుపడ్డదాకలాలు అనేక ఉన్నాయని ఆదివాసీలు వాపోతున్నారు. నూతనంగా వచ్చిన తాసిల్దార్ మాత్రం.గతంలోనూ వారి వద్ద నుంచి కొన్ని ఫిర్యాదులు తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించిన తరుణంలో ఎలాంటి సమాధానం రాలేదంటూ సమాధానం చెప్పుతుండటం ఆశ్చర్యానికి గురి గురిచేస్తుంది. అని కేవలం నేను ఒక సమాచార ఉద్యోగిగానే మీ సమాచారాన్ని చేరవేస్తాను తప్ప నేను చేసేదేమీ లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఉండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రామన్నగూడెం పంచాయతీ ప్రజలు మండిపడుతున్నారు.వీటన్నింటికీ కారణం ఎవరు.గత ప్రభుత్వంలో భూములేని నిరుపేదలు కొంత సాగు మేరకు భూములు సాగుచేసుకుంటున్న మాట కొందరికి పట్టాలు వచ్చిన మాట నిజమే,మరి వీటిని ఎందుకు అడ్డుకుంటున్నారు.ఎవరు అడ్డుకుంటున్నారు అన్న ప్రశ్నలు మాత్రం రామన్నగూడెం పంచాయతీ ప్రజలకు మిగిలిపోయే ప్రశ్న.పంచాయతీ ప్రజలు మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షనా ప్రజా సంఘా, ఆదివాసి నాయకులతో కలిసి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**పాల్వంచ టౌన్ జూన్ 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మరియు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్, కాలేరు సింధుతపస్వి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగినదని, ఈయొక్క ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని, భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి భద్రాద్రి జిల్లాలోని రైతులు భూములు ఇచ్చారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గరికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఈ యొక్క సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం. గత ఎన్నికలలో అధికారం చేజిక్కించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అలవి కానీ హామీలను 6 గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసకారితనానికి నిదర్శనమని 6 గ్యారెంటీలలో ముఖ్యమైన 13 హామీలలో రైతు భరోసా 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆరోగ్యశ్రీ 10 లక్షలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము మరియు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకము, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఇవన్నీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే పై హామీలను అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ధర్నాలు చేస్తూ, నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ, మండల నాయకులు జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారూముల్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రవి, పూజల ప్రసాద్, ఆలకుంట శోభన్, కాలేరు అఖిల్ మహర్షి, తోట లోహిత్ సాయి, గంగాధరి పుల్లయ్య, రుక్మాంగాదర్, మహమ్మద్ ఆదిల్, శ్రీకాంత్, కదలి సత్యనారాయణ, ఆర్. వి. రమణ, ధరిమెళ్ల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

